# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**ఇంటింటి ప్రచారంలో లింగాల కమల్‌రాజు**

మధిర, నవంబర్ 24: మధిర మరింత అభివృద్ధి చెందాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరినప్పుడే సాధ్యమని బీఆర్‌ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. శుక్రవారం మధిర మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారంలో ఆయన ఈవీఎం నమూనాను ఓటర్లకు చూపుతూ కారు గుర్తుపై ఓటు వేయాలని అవగాహన కల్పించి మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే మూడు సార్లు గెలిచినప్పటికీ మధిర అభివృద్ధి మాత్రం అంతంత మాత్రంగానే ఉండిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అయినప్పటికీ సీఎం కేసీఆర్ పక్షపాతం వహించకుండా పదేళ్లుగా మధిర అభివృద్ధికి బాటలు వేశారన్నారు. జరిగిన అభివృద్ధిని కనీసం ప్రజలకు తెలియజేయకుండా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యం వహించాడన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు ప్రచారాలు చేస్తూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి ఏర్పడబోతుందని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు మొండితోక లత, మల్లాది వాసు, కరివేద సుధాకర్, కనుమూరి వెంకటేశ్వరరావు, జీ.వీ.రెడ్డి, అరిగె శ్రీనివాసరావు, కపిలవాయి జగన్మోహన్‌రావు, మూడ్ ప్రియాంక, కటారి రాఘవ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





ఇంటింటి ప్రచారంలో అభ్యర్థి లింగాల కమల్‌రాజు, ప్రచారం నిర్వహిస్తున్న కమల్‌రాజు, నాయకులు

## కమల్‌రాజు గెలుపు ఖాయం



గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

ఎర్రుపాలెం, నవంబర్24: ఆర్‌ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు ఖాయమని ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ అన్నారు. పెద్దగోపవరంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 10 కుటుంబాలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి బీఆర్‌ఎస్ అండగా ఉంటుందన్నారు. లింగాల కమల్‌రాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పంబి సాంబశివరావు, దేవరకొండ శిరీష, శీలం కవిత, ఇనుపనూరి శివాజీ, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సగ్గుర్తి కిషోర్‌బాబు, ఇనుపనూరి సుధాకర్‌రావు, ముత్తయ్య, ప్రభాకర్ రావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, అనిల్, కిరణ్, సుబ్బారావు, మంద శ్యాంబాబు, అద్దంకి కిశోర్, గద్దల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మా నాన్నను గెలిపించండి

- **తండ్రి గెలుపును కాంక్షిస్తూ కమల్‌రాజు కొడుకు, కూతురు విస్తృత ప్రచారం**

బోనకల్లు, నవంబర్24: అన్నలారా.. అక్కలారా.. జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తమ నాన్నను గెలిపించాలని కోరుతూ అభ్యర్థి కమల్‌రాజు కొడుకు అభ్యుదయ్, కూతురు అభిజ్ఞ శుక్రవారం బోనకల్లు, చొప్పకట్లపాలెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మా నాన్నకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఇచ్చి ప్రజాసేవకు చేరువ చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు కోటపర్తి హైమావతి, తన్నీరు జ్యోతి, బానోత్ కొండ, చావా వెంకటేశ్వరరావు, గుండపునేని సుధాకర్‌రావు, కొనకంచి నాగరాజు, గద్దల వెంకటేశ్వర్లు, వెంగళ కనకయ్య, తేళ్లూరి రమేశ్, వడ్డే నవీన్, కోటపర్తి రామారావు, బోయినపల్లి చంటి పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, నవంబర్24: గ్రామాల్లో మధిర బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఓటర్లకు నమూనా బ్యాలెట్‌ను చూపుతూ ఈవీఎంలో 1వ నెంబర్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కమల్‌రాజును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దేవరకొండ శిరీష, శీలం కవిత, మొగిలి అప్పారావు, రామకోటయ్య, బాలరాఘవరెడ్డి, కొండేపాటి సాంబశివరావు, శీలం రాధమ్మ, శ్రీనివాసరెడ్డి, రవి, షేక్ హుస్సేన్, మస్తాన్‌వలీ, చిన్నంరాము, గుర్రాల పుల్లారెడ్డి, తిరుపతిరావు, సీతారామిరెడ్డి, బాజీ, వెంకయ్య, భాస్కర్, చిరంజీవి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, నవంబర్24: లింగాల కమల్‌రాజు కుమారుడు అభ్యుదయ్ శుక్రవారం పలుగ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, దేవరకొండ శిరీష, శీలం కవిత, అప్పారావు, శివాజీ, కిశోర్‌బాబు, చంద్రశేఖర్‌రెడ్డి, బాలరాఘవరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, గాంధీరెడ్డి, భాస్కర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

చింతకాని, నవంబర్ 24 : మధిర నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్‌కు ఓట్లు వేయాలంటూ కమల్‌రాజు తనయ లింగాల అభిజ్ఞ శుక్రవారం ఓటర్లను అభ్యర్థించారు. నాగిలిగొండతో పాటు పలు గ్రామాల్లో ఆమె శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు గడ్డం శ్రీనివాసరావు, చాట్ల సురేశ్, చాట్ల భగవాన్, కొంగర రామారావు, కొల్లి బాబు, వెంకట్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నిత్యం అన్నివర్గాలకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజును గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకుడు వంకాయలపాటి సత్యనారాయణ అన్నారు. నాగులవంచ గ్రామంలో శుక్రవారం ఆయన బూత్‌కమిటీ, గ్రామకమిటీతో కలిసి ఇంటింటి ప్రచారంలో మాట్లాడారు. సీతంపేట గ్రామంలో జరిగిన ప్రచారంలో యూత్‌నాయకులు ఆళ్ల అజయ్, నారపోగు నాగయ్య, బీఆర్‌ఎస్ మండల, గ్రామ శాఖ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



బోనకల్లు : ప్రచారంలో లింగాల తనయుడు అభ్యుదయ్



చొప్పకట్లపాలెంలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న అభిజ్ఞ





చింతకాని : నాగులవంచలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు





ఎర్రుపాలెం : లక్ష్మీపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, ప్రచారం నిర్వహిస్తున్న లింగాల అభ్యుదయ్, చింతకాని : ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు





ఎర్రుపాలెం : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, చింతకాని : కారు గుర్తుకే ఓట్లు వేయాలంటూ అభ్యర్థిస్తున్న లింగాల అభిజ్ఞ, సీతంపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ యువత